2. సాధు జనోత్తమ క్రైస్తవ సంగతి – సమకూడిన మేలౌ నన్న = శోధన లన్నిటి – స్థిరముగ నోర్చెడి – శుభమతి కన్నను – సుఖమే మున్నది ॥మన॥

3. తనువున దానను వానికి దురితము – దగిలెడు విధిఁ గనవలె నన్న = యొనర గ క్రీస్తుని – వధ్యాస్తంభముఁ – గని విశ్వాసముఁ – గట్టిగఁ బెంచిన ॥మన॥

4. క్షమయును స్నేహము ప్రభుకడ నేర్చిన – శత్రువు లిఁక భువి లేరన్న = సమదృష్టి జగ – జ్జనుల గనుంగొను – సత్క్రైస్తవులకు – సాధన మనఁ దగు ॥మన॥

5. పరమదయానిధి క్రీస్తుని బలమునఁ – బాప భరంబులు విడు నన్న = పరిశుద్ధాత్ముని – బంధుత్వంబున – అరమర చీఁకటు – లన్నియుఁ దొలఁ గును ॥మన॥

–పురుషోత్తము చౌదరి

# 490 క్రీస్తునందు ఆనందించుట

రా –ముఖారి తా–త్రిపుట

మా యేసు క్రీస్తుని – మఱుఁగు గల్గెనురా = నా యాత్మ ఘనరక్షా – [1]నగమ నెక్కెను రా ॥మా యేసు॥

1. ముందు నాలో పాప – ములు జూడఁ బడెరా డెందము తా నన్ని – టిని నొప్పుకొనెరా = యందుకై బలు దుఃఖ మాత్మఁ జెందెనురా –సందేహములు [2]వీడు – జూడఁ గన్గొనెరా ॥మా యేసు॥

2. సువిశేష బోధనా – చెవు లాలించెనురా – అవివేక [3]శాస్త్రోక్తు –లంటు వీడెనురా = [4]నవసత్క్రైస్తవ [5]గోష్ఠి – భువి నా కబ్బెనురా – వివిధము లగు [6]వేల్పు – ల్విష మైరిగదా ॥మా యేసు॥

3. బాధగురువుల మోము – ల్బహు [7]లజ్జఁబడెరా – [8]గాఢ మంత్రము లన్ని – [9]కడగండ్లయి చెడెరా = శోధించి నాయాత్మ – శుద్ధిగోరెనురా – సాధించి ప్రభుక్రీస్తు – శరణుఁ జొచ్చెనురా ॥మా యేసు॥

---

[1]కొండ. [2]విడిపోవు. [3]శాస్త్రంపుమాటలయెక్క. [4]నూతనమైన. [5]సహవాసము. [6]దేవుళ్లు. [7]సిగ్గు [8]చిక్కైన. [9]బాధకరములు.



4. మతిలోని లోఁతు మ – ర్మము గానఁబడెరా – మితిలేని ఘనపాప – మే నిండు కొనెరా = హితముగా తన జీవ – మిచ్చె క్రీస్తుఁడురా – మృతిచేత మన పాప – [1]వితతి గొట్టెనురా ॥మా యేసు॥

5. కులగోత్రముల బుద్ధి – కుటిలంబుఁ దెగెరా – బలవత్పిశాచ శృం ఖలము విఱిగెనురా = సిలువ మోసినవాని – చిర సౌఖ్యోన్నతిరా– నెలవుగ నాలోన – నిలచి యున్నదిరా ॥మా యేసు॥

6. తనపోల్కె నొరులఁ గ – న్గొనఁ బ్రేమయ్యెనురా – మనసు దేవునికి న – ర్పణ సేయఁ బడెరా = ఘన కృపశాంతులు – గొనెను నెమ్మదిరా – మనసు మార్పడి మోక్ష – మహిమ గన్గొనెరా ॥మా యేసు॥

– పురుషోత్తము చౌదరి

# 491 పరమభాగ్యము కొరకు ఎదురుచూచుట

రా –శ్రీరాగము తా–అట

యేసును చూచుట యెన్నటికో పర – వాసుఁడ నగుట యెన్నటికో = భాసురముగ నా – పరమ జనకు సిం – హాసనమున దూ – తాదుల మధ్యను ॥యేసును॥

1. బలితంబగు పైశాచిక బంధన – పాశము వదులుట యెన్నటికో = [2]సలలితముగ నా – సద్గురు పాద – స్థలమున కరఁగుట యెన్నటికో ॥యేసును॥

2. ధాత్రిఁ గష్ట దుఃఖాబ్ధిని మన మిఁక – ధాటిగ దాఁటుట యెన్నటికో = మైత్రితోడఁ బర మాత్ముని చెంతను – మనసు [3]తీర – మను టెన్నటికో ॥యేసును॥

3. కాంచనమకుటము కనకపు వీణెయు – ఘనముగఁ దాల్చుట యెన్న టికో = [4]యంచితముగ హాలె – లూయా పాటల – నానందించుట యెన్నటికో॥యేసును॥

4. శోధన బాధల నీ ధరఁ బొందక – శోకము గెల్చుట యెన్నటికో = సాధూత్తమ జన – సాంగత్యమ్మున – సంతస మొందుట యెన్నటికో ॥యేసును॥

---

[1]సహవాసము [2]చక్కఁగా. [3]బ్రతుకుట. [4]ఆశ్చర్యకరముగా.